01ATP22_01ATP22.qxd 03-02-2025 PM 11:06 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



మంగళవారం 04 ఫిబ్రవరి 2025 పేజీలు : 04

# మున్సిపల్ చైర్మన్ గా డిఇ రమేష్ ఎన్నిక

## 22వ చైర్మన్ గా ప్రమాణస్వీకారం
## ఓటింగ్ కు హాజరైన బాలయ్య, పార్థ







ఓటింగ్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ , చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న డిఇ రమేష్ , రమేష్ ను ఆశీర్వదిస్తున్న బాలయ్య

**హిందూపురం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

హిందూపురం స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత డి.ఇ.రమేష్ కుమార్ ఎన్నికయ్యారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు హిందూపురం తెలుగుదేశం పార్టీ పార్టీలో చురుకైన నేతగా, అజాత శత్రువుగా గుర్తింపు పొందిన రమేష్ కు ఎట్టకేలకు న్యాయం జరిగింది. పెనుకొండ రిసార్ట్స్ లో క్యాంపు నుంచి సోమవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకున్న మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక శాసనసభలో బాలకృష్ణను కలిశారు. తదుపరి ఉదయం 10:30 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు. ఎన్నికల అధికారి, ఆర్డిఓ ఆనంద్ కుమార్, సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు నేతృత్వంలో ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. 11 గంటలకు సమావేశం ప్రారంభం కాగానే తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థిగా రమేష్ కు మద్దతు ఇచ్చే కౌన్సిలర్లు చేతులెత్తాలని ఆర్డిఓ కోరారు. ఎక్స్ అఫీషియో హోదాలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎంపీ పార్థసారథి సహా మొత్తం 23 మంది మెజారిటీ సభ్యులు చేతులెత్తి మద్దతు ఇవ్వడంతో చైర్మన్ గా రమేష్ ఎన్నికైనట్లు ఆర్డీవో ప్రకటించారు. మరోవైపు వైసీపీ ప్రతిపాదిత చైర్పర్సన్ అభ్యర్థి లక్ష్మికి మద్దతుగా 14 మంది చేతులెత్తారు. కౌన్సిలర్ గుర్తింపు కార్డు తీసుకు రాలేదన్న కారణంతో వైసిపి కౌన్సిలర్ మారుతి రెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో ఆయన ఓటును అధికారులు ఓటింగ్ పరిగణన లోకి తీసుకోలేదు. చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఐదు నిమిషాల్లో ముగిసింది. జై బాలయ్య నినాదాలతో కౌన్సిల్ హాల్ మారుమోగింది. హిందూపురం మున్సిపల్ 22వ చైర్మన్ గా రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు. తదుపరి డిక్లరేషన్ ఫారం ను అధికారులు అందజేశారు. ఎమ్మెల్యేకు రమేష్ పాదాభివందనం చేయగా బాలయ్య ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ హిందూపురం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు తెస్తున్నట్లు మరోసారి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా హిందూపురం పై సానుకూలంగా ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు. రోడ్లు,డ్రైన్లు, తాగునీటి సరఫరా కోసం రూ. 200 కోట్లతో పాటు అదనంగా మరో 100 కోట్లు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనకు పద్మభూషణ్ అవార్డు రావడంపై బాలయ్య స్పందించారు. అవార్డులు తనకు అలంకారం కాదని తానే అవార్డులకు అలంకారమని అభివర్ణించారు. తన తండ్రి ఎన్టీఆర్ కు భారతరత్న రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏలు శ్రీనివాసరావు, బాలాజీ, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, అంజలి, అయూబ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, నెట్టప్ప,లేపాక్షి ఆలయం ట్రస్ట్ చైర్మన్ రమానందన్, పట్టణ మాజీ అధ్యక్షులు అమర్నాథ్, భాస్కర్, మంగేష్, ప్రియా గంగాధర్ తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రమేష్ ను సత్కరించారు. వైసీపీ కౌన్సిలర్ల నిరస న మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కౌన్సిల్ హాల్లో జరుగుతున్న సమయంలో ఉత్కంఠ నెలకొంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గెలుపొంది టిడిపి శిబిరంలో కూర్చున్న కౌన్సిలర్లను ఉద్దేశించి వైసిపి కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేమి ప్రజాస్వామని విమర్శిస్తూ, జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ కౌన్సిల్ నుంచి బయటకు వెళ్లిపోయారు. మున్సిపల్ చైర్మన్ గా నిన్నటి వరకు వ్యవహరించిన బలరామిరెడ్డి, వైస్ చైర్మన్ జబీవుల కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫ్, నాగేంద్రబాబు తదితర 14 మంది కౌన్సిలర్లు ఎన్నికను బహిష్కరిస్తూ వెళ్లిపోయారు.







# కేతిరెడ్డి పెద్దారెడ్డి హౌస్ అరెస్ట్



కేతిరెడ్డి పెద్దారెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన దృశ్యం

**యల్లనూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలోని తన నివాసంంలో సోమవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లాలని బయలుదేరే సమయంలో పోలీసులు విషయం తెలుసుకుని అనంతపురం



విలేకరులతో మాట్లాడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో అక్కడికి వెళ్లి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లకుండా ఆపి హౌస్ అరెస్ట్ చేసి నోటీసులు ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పోలీసులు తిమ్మంపల్లిలో భారీ బందోబస్తు చేపట్టారు.

**తాడిపత్రిలో ప్రజాస్వామ్యం ఉందా :** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిలో ప్రజాస్వామ్యం వుందా అంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను తాడిపత్రికి వెళ్లనివ్వకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యం వుందా లేదా అని ఆయన ప్రశ్నించారు. జిల్లా ఎస్పి సహకరించి తనను తాడిపత్రికి వెళ్లేలా చూడాలని ఆయన కోరారు.

# తాడిపత్రి నియోజకవర్గం అభివృద్ధికి రూ.11 కోట్లు మంజూరు

## - రాష్ట్ర రోడ్లు భవనాలశాఖామంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి





జె.సి ప్రభాకర్‌రెడ్డి , మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డితో మాట్లాడుతున్న మంత్రి జనార్ధన్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తాడిపత్రి నియోజకవర్గం అభివృద్ధికి 11 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖామంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి స్వగృహానికి సోమవారం మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డికి జె.సి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో పెద్దారెడ్డి నిరంకుశత్వ దుర్మార్గాలను కేవలం జె.సి ప్రభాకర్‌రెడ్డి తట్టుకోగలిగారన్నారు. తాడిపత్రి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని జిల్లాలో రోడ్లకు 26 కోట్లు మంజూరు కాగా కేవలం తాడిపత్రిలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిల విజ్ఞప్తి మేరకు 11 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డితో పాటుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జె.సి ప్రభాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో వ్యవస్థలు నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. నిర్వీర్యమైన వ్యవస్థలన్నింటిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పునర్వైభవం తెస్తున్నామన్నారు.

గుంతలమయమైన రహదారులకు 1061 కోట్లతో మరమ్మతులు చేపట్టామని జగన్ పరిపాలన వల్ల పరిశ్రమలు వెనక్కు వెళ్లాయని, మౌళిక సదుపాయాలు అభివృద్ధి చెందితే పరిశ్రమలు రాష్ట్రానికి వస్తాయని పిపి మోడల్ తరహా 3500 కిలోమీటర్ల రహదారులు ఎస్టిమేషన్స్ తయారు చేసి సిద్ధంగా వున్నామని రాష్ట్ర రహదారులను నేషనల్ హైవేకి అనుసంధానం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాకు రహదారుల అభివృద్ధికి 24 కోట్లు కేటాయించారని తాడిపత్రికి 11 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి తెలియచేశారు.

# గత ఐదేళ్లలో క్రీడా వ్యవస్థ అధ్వానంగా మారింది..శాప్ చైర్మన్ రవినాయుడు

- పరిటాల ఘాట్ వద్ద నివాళి.. ఎమ్మెల్యే సునీతతో భేటి
- క్రీడా పరంగా నియోజకవర్గంలో సమస్యల్ని వివరించిన ఎమ్మెల్యే సునీత
- రామగిరి స్టేడియంను పరిశీలించిన శాప్ చైర్మన్ రవి నాయుడు
- రామగిరి స్టేడియంకి మరమ్మత్తులు చేయిస్తానని హామీ
- చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి స్టేడియంలు నిర్మిస్తున్న రవినాయుడు



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు

**రామగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

గత ఐదేళ్లలో క్రీడా వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారిందని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ రామగిరిలోని పరిటాల రవీంద్ర స్టేడియం అని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. ఆయన సోమవారం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా పరిటాల రవి ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల నివాసంలో ఎమ్మెల్యే సునీతతో బేటి అయ్యారు. క్రీడా పరంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే సునీత వివరించారు. పాఠశాలల్లో క్రీడల పరంగా ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. గతంలో తాము ఏర్పాటు చేసిన వాటిని కూడా పర్యవేక్షణ లేక నిర్వీర్యం చేశారన్నారు. రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి స్పోర్ట్స్ స్టేడియంల గురించి చర్చించారు. వైసిపి హయాంలో అవి ఎలా మరుగున పడ్డాయన్నది ఎమ్మెల్యే సునీత వివరించారు. అనంతరం రామగిరి ఎంజేపి పాఠశాలకు చెందిన జూడో టీం విద్యార్థులు శాప్ చైర్మన్‌ను కలిశారు. ఇటీవల రాష్ట్రంలో సాధించిన పతకాలతో ఎమ్మెల్యే సునీత సమక్షంలో శాప్ చైర్మన్‌ని కలిశారు. ఒక మారు మూల ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు ఇలా జూడో వంటి క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. ఈ పాఠశాలల్లో క్రీడలు ఆడుతున్న వారిని ప్రోత్సహించాలని, ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అక్కడి నుంచే నేరుగా రవినాయుడు రామగిరిలోని పరిటాల రవీంద్ర మెమోరియల్ స్టేడియంకు వెళ్లారు. స్థానిక టిడిపి నాయకులు, శాప్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులతో కలిసి స్టేడియంను పరిశీలించారు. టిడిపి హయాంలో 2 కోట్ల 20లక్షలతో స్టేడియం నిర్మిస్తే.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో దీనిని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. రామగిరి ప్రాంతంలో నాయకులు వివరించారు. వెంటనే వీటి మరమ్మత్తులకు అంచనాలు సిద్ధం చేయాలని రవినాయుడు ఆదేశించారు. స్టేడియంకు పూర్వవైభవం తెస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు గత టిడిపి ప్రభుత్వంలో 2.20 కోట్ల అంచనాలతో చేపట్టిన చెనే న్నకొత్తపల్లి, కనగానపల్లి స్టేడియంల నిర్మాణం కూడా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిపివేశారన్నారు. అప్పటి వరకు చేసిన ఖర్చులు, వృథా అయిందన్నారు. ఈ రెండు స్టేడియంలు కచ్చితంగా నిర్మిస్తామని, తాజాగా అంచనా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీప్రభుత్వంలో అన్ని ప్రాంతాల్లో ఇలా క్రీడా వ్యవస్థను అధ్వానంగా మార్చేశారని రవినాయుడు మండి పడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో క్రీడల పట్ల యువతకు చాలా ఆసక్తి ఉందని, వారిని అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు.



క్రీడాకారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత, శాప్ చైర్మన్ రవినాయుడు

# పోలీసుల ప్రత్యేక నిఘాలో తాడిపత్రి

## - శాంతిభద్రతలను కాపడుతాం
## - ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి



మీడియాతో మాట్లాడుతున్న ఏఎస్పి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

తాడిపత్రిలో పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ప్రస్తుతం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిల ఇళ్లు పోలీసుల వలయంలోకి వెళ్లాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పట్టణంలోని తన గృహానికి వస్తున్నారన్న నేపథ్యంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అనుచరులు పెద్దఎత్తున సోమవారం ఉదయం ఆయన స్వగృహానికి చేరుకున్నారు. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం జరిగిన సంఘటనల దృష్ట్యా పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా వుండేందుకు ఏఎస్‌పి రోహిత్ కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో తాడిపత్రిలోని ఇరుపార్టీల రాజకీయ నాయకుల ఇళ్లవద్ద, జూనియర్‌కళాశాల మైదానాన్ని ప్రత్యేక పోలీసు బలగాలతో మొహరింపచేశారు. జూనియర్ కళాశాల భవనంపైనుండి దేగకన్నుతో నాయకులు,అనుచరుల కదలికలను పరిశీలించారు. డ్రోన్లను ఉపయోగించి పరిసర ప్రాంతాలను తూర్పారబట్టారు. ఏఎస్‌పి రంగంలోకి దిగి జె.సి నివాసం వద్ద వున్న ఆయన అనుచరులను గుమిగూడకుండా చర్యలు చేపట్టారు. కేతిరెడ్డి పెద్దారెడ్డిని తిమ్మంపల్లిలోని ఆయన స్వగృహంలో గృహ నిర్బంధం చేసి 41 నోటీసులు అందచేశారు. ప్రస్తుతానికి తాడిపత్రిలో ప్రశాంతత నెలకొన్నప్పటికీ తాడిపత్రికి త్వరలోనే వస్తానని కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రకటన మరోవైపు టిడిపి కౌన్సిలర్లు, మహిళా నాయకురాలు సోషల్ మీడియా వేదికగా పెద్దారెడ్డి రాకపై చేసిన ఘాటు విమర్శలు పట్టణ వాసుల్లో ఉత్కంఠ రేపుతున్నాయి.



జె.సి నివాసం వద్ద బందోబస్తు వున్న దృశ్యం

# హిందూపురానికి ఇది బ్లాక్ డే..

## - ప్రజాస్వామ్యాన్ని టిడిపి హత్య చేసింది - వైసిపి ఇన్చార్జి దీపిక వేణురెడ్డి ఫైర్





ధర్నా చేస్తున్న వైసిపి శ్రేణులు, మీడియాతో వైసిపి ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి

**హిందూపురం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కోసం వైసీపీకి చెందిన కౌన్సిలర్లను టిడిపి కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని.. ఇది హిందూపురానికి చీకటి రోజు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి మండిపడ్డారు. చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న మున్సిపల్ కార్యాలయానికి టిడిపి నాయకులను అనుమతించిన పోలీసులు తమను అడ్డుకున్నారని నిరసిస్తూ రోడ్డుపై కూర్చుని ధర్నాకు దిగారు. బాలయ్య డౌన్ డౌన్.. టిడిపి డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. అనంతరం ఆ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఫ్యాన్ గుర్తు పై గెలిచిన మా పార్టీ కౌన్సిలర్లు బుద్ధిలేక మీ పార్టీలో చేరడానికి వస్తే.. మీకైనా బుద్ధి లేదా అంటూ ప్రశ్నించారు. హిందూపురం ప్రజలు తెలుగుదేశంపార్టీ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసిన విధానాన్ని గుర్తుపెట్టుకోవాలని కోరారు. కన్నతల్లి లాంటి పార్టీని విడిచిపెట్టి వేరే పార్టీలో ఎలా చేరుతావని ఓ సినిమాలో బాలకృష్ణ చెప్పిన డైలాగులను ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ నిజజీవితంలో బాలయ్య భిన్నంగా వ్యవహరిస్తున్నారని వివరించారు.మున్సిపల్ చైర్మన్ సందర్భంగా ఎన్నికల అధికారులు, పోలీసులు వ్యవహరించిన తీరుపై వీడియోలతో సహా కోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. టిడిపిలో చేరిన 13 మంది మినహా మిగిలిన 17 మంది కౌన్సిలర్లు ఓటింగ్ హాజరు కావాల్సి ఉండగా బాపూజీ నగర్ చెందిన చిన్నమ్మ, హబీబ్ గైర్ హాజరు కావడంపై తీవ్రంగా విమర్శించారు. పార్టీ ఫిరాయించిన కౌన్సిలర్లకు రాజకీయ భవిష్యత్తు లేదని హెచ్చరించారు. తాము చేరిన టిడిపిలో కూడా వారికి విలువ ఉండదని ఎద్దేవా చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జేపీవుల్ల, కురువ విభాగం వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్, ఆసీఫ్, మల్లికార్జున, నాగరాజు,దాదు, మహేష్, రూరల్, టౌన్, లేపాక్షి, చిలమత్తూర్ మండలాల కన్వీనర్లు రాము, మన్సూర్, నిస్సార్, రామకృష్ణారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 03-02-2025 PM 11:11 Page 1



# రైతును ఆదుకొనేందుకే కందులు కొనుగోల కేంద్రం



కందులు కొనగోలు కేంద్రం ప్రారంభించిన తెదేపా కన్వీనర్

**డి.హిరేహాళ్, ఫిబ్రబరి 03 ప్రభాతవార్త:**

రైతు సంక్షేమంతోనే దేశక్షేమం ముడిపడి ఉందని రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని అందుకు తమ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సహకారం కందులు కొనగోలు కేంద్రం ప్రారంభంకు శ్రీకారం చేట్టడం జరిగిందని కంది రైతు కొనుగోలు కేంద్రంనఉ సద్వినియోగం చేసుకోవాలని తెదేపా మండల కన్వీనర్ భనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం డి.హిరేహాళ్ మండల పరిధిలొని మల్లికేతి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో దాదాపీర్, సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి కందులు కొనుగోలు కేంద్రమును పూజలు అనంతరం ప్రారంభించారు. కంది రైతుల శ్రమ వృథా కాకూడదని, నష్టం వాటిల్ల కూడదన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే కాలవ చొరవ చూపుతూ కందులు కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడంతో మల్లికేతి ప్రాథవమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మార్క్, ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో కందులు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నదాతలు కందుల్లో నాణ్యత ర్పమాణాలను పాటించి ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాళు కందులు ధర రూ.7,550పొందాలని కొనుగోలు అనంతరం రైతులకు అందాల్సిన డబ్బును ప్రభుత్వం బ్యాంకు ఖాతాలకు జమ చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు రైతుల నుండి కందులు కొనుగోలు చేస్తామని మల్లికేతి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈఓ సూచించారు.

## విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి -ఏఈ భరత్

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 03 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఏఈ భరత్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబోయే విద్యుత్ అదాలత్లో భాగంగా రైతులు తమకున్న సమస్యల ను అర్జీ రూపంలో తెలియజేస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ కార్యక్రమమును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్‌బ్రేకర్లు..

**గుమ్మఘట్ట, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**



స్పీడ్ బ్రేకర్లు వేస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని గోనభావి గ్రామంలో మిద్దింటి వారితోట వద్ద సోమవారం రెండు స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలు ఈ ప్రదేశంలో ఎక్కువగా జరుగుతున్నాయి, ఈ విషయం గురించి టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు మిద్దింటి ధానవేంద్రప్ప ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసెకెళ్ళారు. ప్రమాదాలు అరికట్టేందుకు స్పీడ్ బ్రేకర్ల అవసరం ఉంది, గతంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు స్పీడ్ బ్రేకర్లు లేకుండా పరిమితికి మించి వేగంగా ప్రయాణించే సమయంలో కుక్కలు కూడా చనిపోయిన పరిస్థితి ఏర్పడింది స్పీడ్ బ్రేకర్లు వేయడంతో ప్రమాదాలు అరికట్టేందుకు కృషి చేసిన కాలవ శ్రీనివాసులుకు, మిద్దింటి ధానవేంద్రప్పకు ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

## సామూహిక అక్షరాభ్యాసం



సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న తల్లిదండ్రులు

**రాయదుర్గం, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**

పట్టణంలోని ఓబుళాచారిరోడ్‌సమీపంలో ఉన్నసరస్వతి విద్యామందిరంలో మాఘశుద్ద పంచమి శ్రీసరస్వతి మాత ఆవిర్భవించిన పర్వదినా సందర్భంగా పాఠశాల సామూహిక అక్షరాభ్యాసంను సోమవారం స్వామి అర్చనానంద సమక్షంలో నిర్వహించారు. ఇందులో భాగంగా 90మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఓం నమ: శివాయ సిద్ధం నమ: అని అక్షర శ్రీకారంని స్వామి అర్చనానంద మరియు పాఠశాల పెద్దలు, పిల్లలకి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారుల నాలుకపై బీజారక్షరాలు రాసి ఆశీర్వదించారు. సమితి కార్యదర్శి సోమా నీలకంఠ, వసంత పంచమి విశిష్టతను తెలిపారు. షోడశ సంస్కారాలలో అక్షరాభ్యాసం ఒకటనని ప్రాముఖ్యతను వివరించారు, చిన్నారుల ఫౌండేషన్ లెవెల్ సాంస్కృతిక ప్రదర్శనలు చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటి సభ్యులు, అధ్యక్షులు పొరాల ధనార్జన, పాఠశాల కార్యదర్శి తుకారం, సభ్యులు వేణుగోపాల్ శెట్టి, సమితి కోశాధికారి శంకర్, హులికుంటి మూర్తి, సాంబమూర్తి, కౌన్సిలర్ ప్రశాంతి, ప్రధానాచార్యులు రాజేశ్వరి మరియు ఆచార్య బృందం పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా రాంభూపాల్





**అనంతపురం, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త బ్యూరో)**

సిపిఎం రాష్ట్ర సమావేశాల్లో అనంతపురం జిల్లాకు చెందిన రాంభూపాల్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.. రాంభూపాల్ రెండోసారి వరుసగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్ని కావడం విశేషం. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఉన్న నల్లప్ప కూడా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే మహిళా నేత సావిత్రి సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## చైర్మన్ రమేష్‌కు సన్మానాల వెల్లువ

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



సత్కరిస్తున్న బాచి తదితరులు

హిందూపురం మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన రమేష్ కుమార్ ను వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున సన్మానించారు. ఆ పార్టీ నాయకులు భాస్కర్, అమర్నాథ్, మంగేష్ తదితరులు గజమాలతో సత్కరించారు. అదేవిధంగా జనసేన నాయకులు నిమ్మకాయల రాము తదితరులు గాంధీ చౌక్ వద్ద రమేష్ ను సన్మానించారు. టిడిపికి నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కౌన్సిలర్లు, మిత్రులు తదితరులు భారీ పూలమాలతో పుష్పగుచ్చాలు,తలపాగలు ధరింపజేసి ఘనంగా సన్మానించారు.



సన్మానిస్తున్న జనసేన నాయకులు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం ప్రధానం

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



విగ్రహాన్ని అందిస్తున్న చంద్రమోహన్

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు సోమవారం పరిగి మండలం శాసనకోట శివాలయానికి శిల్పి నాగరాజు వద్ద తయారు చేయించిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో చంద్రమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## టిడిపి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

**కణేకల్లు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త:**



వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కణేకల్లు మండలం తహాసీల్దార్ కార్యాలయం నందు లబ్దిదారులకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపి రాష్ట్ర సీపీఐ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీలపై గలమెత్తాలని పిలుపునివ్వడంతో కణేకల్లు మండలం సిపిఐ మండల కార్యదర్శి ఎం.గౌస్‌పీర్, మండల సహాయ కార్యదర్శి ముల్లా సర్మస్‌వలీ, ఎస్. బషీర్ అహ్మద్, పట్టణ కార్యదర్శిలు మాట్లాడుతూ కణేకల్లు మండల వ్యాప్తంగా అనేక సమస్యలపై సిపిఐ నాయకులతో గ్రామాలు, కాలనీలు, వీధుల్లో ఇంటింటికి పోయి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల మహిళలకు ఆరాతీయగా ఎన్డీఏ కూమిటి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తిఅవుతోందని కానీ, కేవలం వృద్ధాప్యఫించన్లు రూ.3వేల నుండి రూ.4వేల కు మరియు వికలాంగులకు రూ.4వేల నుండి రూ.6వేలకు ఫించన్లు పెంచారని, అందులో భాగంగా ఉచిత సిలెండర్లు తప్ప ఆరు పథకాల్లో మిగిలిన పథకాలు అర్హులుగా ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలాలు, గ్రామంలో మూడుసెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు అందులో భాగంగా ప్రతి పేదవానికి ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మాణంకి 4లక్షల రూపాయలు పథకం అమలు చేయాలని మరియు సంక్రాంతికి కానుకగా ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. గత జగన్ ప్రభుత్వం అప్పద్దాల హామీలు ఇచ్చి, అరకొర పథకాలు ఇచ్చి చేతులు దులపుకొని ఎన్నికల్లో గల్లంతైయారు కాబట్టి ప్రస్తుత ప్రభుత్వ కూడాఅలాంటి జాడలో పోకుండా ఇచ్చిన హామీని ప్రతిఒక్కటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలా కానీ ఎడల అన్ని పార్టీలను ఏకతాటిపై తెచ్చుకొని అనుబంధ కార్మికల సంఘాలను కలుపుకొని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై పోరాటాల ద్వారా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొండపాడులో టెంకాయల విక్రయానికి బహిరంగవేలం

**గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



టెంకాయల బహిరంగవేలం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన శ్రీబొలి కొండ రంగనాథ స్వామి దేవస్థానంలో టెంకాయల విక్రయానికి సంబంధించి సోమవారం బహిరంగవేలం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహక అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి టెంకాయలు విక్రయానికి వన్నెదొడ్డి గ్రామానికి చెందిన బీరప్ప అనే వ్యక్తి 6.50 లక్షల రూపాయలకు వేలం దక్కించుకున్నారు. అదేవిధంగా బ్రహోత్మవాలను పురస్కరించుకుని వారం రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా టెంకాయల వేలం నిర్వహించా పెద్దపప్పూరు మండలంకు చెందిన రఘునాథ్‌రెడ్డి అనే వ్యక్తి 3.50 లక్షల రూపాయలకు వేలాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

## సహజ ప్రసవాలు ఆరోగ్యదాయకం

**గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



వైద్యాధికారి మాట్లాడుతున్న దృశ్యం

మహిళలకు సహజ ప్రసవాలు ఆరోగ్యదాయకమని ఆ మేరకు బాలింతలు తగు ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప, డాక్టర్ పవిత్ర పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చిన రోగులకు 45 వేల రూపాయల విలువైన టెన్సోప్లస్ ఇంజెక్షన్ ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా అందిస్తామన్నారు. ఇప్పటి వరకు దాదాపు 26 మంది రోగులకు ఈ ఇంజక్షన్ ఇవ్వగా వారిలో 20 మంది ఆరోగ్యంగా కోలుకున్నారని వారు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసంనప్రభుత్వం ఈ ఇంజక్షన్లను అందరికీ అందుబాటులో వుంచిందని అవసరమైన వారికి ఉచితంగా అందిస్తామని వైద్యఅధికారి ఎల్లప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి అభివృద్ధి సలహా మండలి సభ్యులు చికెన్ శీనా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలను కబ్జాల నుండి రక్షించండి - సిపిఐ డిమాండ్

**చిలమత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

స్మశానవాటికలను కబ్జాల నుండి రక్షించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్‌రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజానమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భూముల ధరలకు రెక్కలు రావడంతో ఇష్టారాజ్యంగా పలువురు స్మశానవాటికలను సైతం ఇష్టారాజ్యంగా కబ్జా చేశారని మరికొన్ని చోట్ల చేసేస్తున్నారని ఈ విషయంపై వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ప్రతి గ్రామానికి సంబంధించిన స్మశానవాటికలో ముళ్ల పొదలను తొలగించి సర్వేలు చేయించి హద్దులు నిర్ణయించాలని, అదేవిధంగా స్మశానవాటికకు వెళ్లడానికి రహదారులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహప్ప, నాగిరెడ్డి, బాలచంద్ర, రామాంజి, గంగాధరప్ప, పురుషోత్తం, తదితర సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లేపాక్షి మహాశివరాత్రి ఉత్సవాలకు రండి

**- ఎమ్మెల్యే బాలకృష్ణను ఆహ్వానించిన లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్**

**లేపాక్షి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే బాలకృష్ణకు మెమెంటో అందచేస్తున్న లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహోత్మవాలకు హాజరు కావాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలయ్యను చైర్మన్ సత్కరించారు. వారు లేపాక్షి ఆలయ అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలయ్య మాట్లాడుతూ లేపాక్షి ఆలయ అభివృద్ధి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా నీవు బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయం మరింత అభివృద్ధి చెందిందన్నారు. పర్యాటకుల పెంపుకు తీసుకున్న చర్యలు హర్షదాయకమని చైర్మన్‌ను బాలయ్య ప్రశంసించారు. శివరాత్రి ఉత్సవాల్లో పర్యాటకులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఎస్‌ఏపిఎస్, ఏఎన్‌కె కళాశాలల్లో వసంత పంచమి వేడుకలు

**-కరస్పాండెంట్ కెంపుల లక్ష్మినారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

**గోరంట్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్

సరస్వతీమాత పుట్టిన రోజు సందర్భంగా గోరంట్ల ఎస్ఏపిఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల, ఏఎన్‌కె డిగ్రీ కళాశాలలో సంయుక్తంగా కరస్పాండెంట్ కెంపుల లక్ష్మినారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణలు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మంది విద్యార్థులు, 30 మంది అధ్యాపకులు కలిసి సరస్వతీమాత పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కెంపుల లక్ష్మినారాయణ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ రోజు సరస్వతీ పూజ చేయడం మంచిదని 4 సంవత్సరాలు దాటిన చిన్నారులకు ఈ రోజు అక్షరాభాస్యం చేయిస్తారని వసంతపంచమి రోజు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యార్థులకు భవిష్యత్తు బాగుంటుందని ప్రజల విశ్వాసమన్నారు. ఈ రోజు తెలంగాణ నిర్మల్ జిల్లా బాసరలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమేష్, రామాంజనేయులు, రామకృష్ణ, లక్ష్మీసాయి, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో 16వ ఆర్థిక సంఘం సమావేశం

**-ముఖ్యమంత్రితో కలిసి హాజరైన ఆర్థిక మంత్రి**

**ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



16వ ఆర్థిక సంఘం సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

దేశ రాజధాని కొత్త ఢిల్లీలో సోమవారం జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఫైనాన్స్ కమీషన్ ఛైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా అధ్యక్షతన ఈ సమావేశం జరుగగా ఆర్థిక శాఖకు చెందిన ముఖ్య అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు తదితర అంశాలపై సుదీర్ఘంగా ఈ సమావేశంలో చర్చించారు.

## ఎస్‌యూవి విభాగంలో సైరోస్‌ను ప్రవేశపెట్టిన కియా

**అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో**



కియా ప్రవేశపెట్టిన సైరోస్

ప్రముఖ మాస్ ప్రీమియం ఆటోమేకర్ కియా ఇండియా రూ.8.99 లక్షల ఆకర్షణీయమైన ప్రారంభ ధరతో ఆల్ న్యూ కియా సైరోస్‌ను విడుదల చేసింది. దీంతో మధ్య, కాంపాక్ట్ ఎస్‌యూవి కేటగిరిల మధ్య కొత్త ఎస్ యూవి సెగ్మెంట్‌ను కియా పరిచయం చేసిందని కియా ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ జున్సు చో చెప్పారు. ప్రీమియం మోడల్స్ ఈవి 9 కార్నివాల్ డిజైన్ స్ఫూర్తితో, సైరోస్ అత్యాధునిక సాంకేతికత, ప్రీమియం సౌకర్యం, భారతీయ వినియోగదారుల కోసం ఒక ప్రత్యేకమైన విలువ ప్రతిపాదనను రూపొందించడానికి ఒక బోల్డ్ డిజైన్‌ను మిళితం చేసిందన్నారు. స్మార్ట్ కనెక్టివిటి కియా సైరోస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ సిస్టమ్‌ను అందిస్తోందన్నారు. దీని ద్వారా డీలర్‌షిప్ సందర్శన అవసరం లేకుండానే 16 కంట్రోల్‌లర్‌ల ఆటోమేటిక్ అప్‌డేట్‌లు సాధ్యమవుతాయన్నారు. సాధారణంగా విలాసవంతమైన వాహనాల్లో మాత్రమే కనిపించే ఈ ఆవిష్కరణను కియా ఇప్పుడు మరింత సౌకర్యవంతంగా చేసిందని చెప్పుకోవచ్చునన్నారు. కియా కనెక్ట్ 2.0 సిస్టమ్ 80కు పైగా ఫీచర్ల విస్తృతమైన సూట్‌ను అందిస్తుందని, సజావు కనెక్టివిటీ ఇంటెలిజెంట్ వెహికల్ మేనేజ్‌మెంట్ ద్వారా డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగు పరుస్తుందన్నారు. అదనంగా కియా ఇప్పుడు, కియా కనెక్ట్ డయాగ్నోసిస్ (కెసిడి)ని పరిచయం చేసిందని వినియోగదారులను వారి వాహనం యొక్క స్థితిని రిమోట్‌గా అంచనా వేస్తుందని అలాగే కియా అడ్వాన్స్డ్ టోటల్ కేర్ (కెఏటిసి), ఇది టైర్ రీప్లేస్‌మెంట్, నిర్వహణ వంటి అవసరమైన సేవల గురించి ఆందోళన-రహిత యాజమాన్యాన్ని నిర్ధారిస్తుందన్నారు. విశాలమైన ఇంటిరియర్స్, కీలక సౌకర్యాల ఫీచర్లుతో గ్లేసియర్ వైట్ షేర్ల్, మెరిసే సిల్వర్, ప్యూటర్ ఆలివ్, ఇంటెన్స్ రెడ్ ఫ్రాస్ట్‌బ్లూ, ఆరోరా బ్లాక్ షేర్ల్, ఇంపీరియల్ బ్లూ, గ్రావిటీ గ్రేతో సహా ఎనిమిది రంగుల ఎంపికలతో సైరోస్ నాలుగు ట్రిమ్‌లలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.

## దేవాలయాల అభివృద్ధికి రూ.90 లక్షలు మంజూరు

**గుంతకల్లు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

నియోజకవర్గం పరిధిలోని పలు దేవాయాల అభివృద్ధికి 90 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని శివాలయానికి, నల్లదాసరపల్లి, చింతలాంపల్లి, దోసలుడికి గ్రామాల్లోని సుంకులమ్మ దేవాలయాలకు పామిడిలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయానికి, కొంగనపల్లి రామాలయం, ఓబులాపురం ఆంజనేయస్వామి దేవాలయం, పట్టణంలోని మోదీనాబాద్‌లో వున్న కోదండరామస్వామి దేవాలయం, భాగ్యనగర్‌లోని శ్రీరామభక్త ఆంజనేయస్వామి దేవాలయాలకు 10 లక్షల చొప్పున మొత్తం 90 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. దేవాలయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు పలువురు అభినందన కృతజ్ఞతలు తెలిపారు.

## సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ట

**విడపనకల్లు, ఫిబ్రవరి 3 ప్రభాత వార్త :**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని సోమవారం నాడు ప్రతిష్ఠించారు. ఉదయం గ్రామ ప్రధాన వీధుల గుండా మేళ తాళాలతో విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొని రాగా, విద్యార్థినీ విద్యార్థులు వెంట నడిచారు. అనంతరం పాఠశాల ఆవరణలో శాస్త్రోక్తంగా ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ చంద్ర శేఖర్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ బండి శ్రీనివాసులు, హనుమంతప్ప, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శంకరుడా జీడిపల్లి, గొల్లపల్లి రిజర్వాయర్లు నువ్వు కట్టావా నీ బాస్ కట్టాడా..!!

- నీళ్ల గురించి మాట్లాడే అర్హత నీకుందా..ఐదేళ్లలో నువ్వు చేసిన అభివృద్ధి మెడికల్ కాలేజీకి 4 పిల్లర్లే
- గోరంట్ల మండలం పాలసముద్రం నుండి అన్ని చెరువులకు నీళ్లు అన్నావు..జానడు కాలువ అయినా తీసావా
- ప్రజలు పదవిని పీకేశారు..మీ పార్టీలో నీకు స్థానం లేకుండా చేశారు..నువ్వా మంత్రి సవితమ్మ గురించి మాట్లాడేది





సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ సోము, హాజరైన మండల సీనియర్ నాయకులు

**గోరంట్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

కాలువల ద్వారా చెరువులకు నీళ్లు తెచ్చి నింపాల్సిన కూటమి నాయకులు మంత్రి సవితమ్మ ప్రజలను, రైతులను గాలికి వలిలేసిందని మాజీమంత్రి శంకర్‌నారాయణ చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో ఆయనపై మండిపడ్డారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణచౌదరి, నరేష్, నిడిమామిడప్ప, మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, పెయ్యాల వెంకటరెడ్డి, మల్లాపల్లి మహమ్మద్, కిషోర్‌రాయల్, జయరాం, బొబ్బిలి రాము, తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శంకర్‌నారాయణపై దుమ్మెత్తిపోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ చెరువులకు నీరు ఇవ్వలేదని నిన్న ప్రెస్‌మీట్‌లో మాట్లాడడం జరిగిందని అయితే మాజీ మంత్రి శంకర్‌నారాయణ కారణాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నాడని ఎందుకంటే ఈ నియోజకవర్గంలో 2014-19 మధ్యకాలంలో గొల్లపల్లి రిజర్వాయర్ స్థలానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాలుగు మార్లు పర్యటించి గొల్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేయించి హంద్రీనీవా కాలువులు పూర్తి చేయించి పెనుకొండ నియోజకవర్గంలోని చెరువులకు నీటిని నింపడం జరిగింది. అదేవిధంగా హిందూపురం నియోజకవర్గంలోని చెరువులకు కూడా నీరు తీసుకపోవడం జరిగిందని అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వంన అప్పటి ఎమ్మెల్యే, అప్పటి మంత్రి శంకర్‌నారాయణ హంద్రీనీవా కాలువలు వెడల్పు చేయకపోవడం వల్ల మరి కాలువలు మరమ్మతులు చేయకపోవడం వల్ల 2024 సంవత్సరానికి హంద్రీనీవా కాలువలు పూర్తిగా దెబ్బతిని కాలువ గట్లు తెగిపోవడం జరిగింది. ఇందుకు కారణం అప్పటి ఎమ్మెల్యే అప్పటి మంత్రి శంకర్‌నారాయణ కారణం అని పేర్కొన్నారు.

**శంకర్‌నారాయణ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పు :** శంకర్‌నారాయణ నీకు సూటి ప్రశ్నలు వేస్తున్నాం జీడిపల్లి, గొల్లపల్లి రిజర్వాయర్లు కట్టిందెవరు, గోరంట్ల మండలంలో నాసన్, బెల్ పరిశ్రమలు, పెనుకొండ వద్ద కియా పరిశ్రమ తెచ్చింది ఎవరు, పెనుకొండ కొండపైకి అద్భుతమైన రోడ్డు వేసింది ఎవరు. గోరంట్లలో చిత్రావతిపై బ్రిడ్జి కట్టింది ఎవరూ, గోరంట్లకు సత్యసాయి పైపులైన్ వేసింది ఎవరు, ఇక నీ వంతుగా చూస్తే నీ ఐదేళ్ల మంత్రి పదవి కాలంలో పెనుకొండ వద్ద కేవలం ఒకే ఒక్క మెడికల్ కాలేజి అని పేరు చెప్పి నాలుగు పిల్లర్లు నిర్మించారు తప్ప పూర్తి చేసిన ఘనత మీకు ఏమైనా వుందా అలా వుంటే రండి బహిరంగ చర్చకు సిద్ధం అంటూ వారు సవాల్ విసిరారు. సొంత పార్టీ కేడర్‌పైనే 100 అక్రమ కేసులు పెట్టిన ఘనత నీదే నీ హయాంలో నువ్వు ఏ ఊరికి వెళ్లినా బహిరంగంగా ప్రజలు చీదరించింది నిన్ను కాదా చెప్పండి సమాధానం అంటూ టిడిపి శ్రేణులు అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఇప్పటికైనా అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తున్న మంత్రి సవితమ్మను విమర్శించడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీలర్ అజంతుల్లా, వడ్డిపల్లి రమణ, వాల్మీకి సోమశేఖర్, కాంగారెడ్డిపల్లి ఆది, తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 03-02-2025 PM 11:07 Page 1



# గ్రామానికి రోడ్డొచ్చింది... పల్లెకు పండగొచ్చింది

- ఎన్నికల ముందు మాట ఇచ్చాను రోడ్డు వేసే గ్రామంలోకి అడుగుపెట్టాను..
- వేస్తున్న రోడ్లను ఆపేసిన చరిత్ర తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిది.. ఎమ్మెల్యే పరిటాల సునీత...



రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి, 03(ప్రభాతవార్త**

గ్రామానికి రోడ్డు వచ్చింది ఈ పల్లెకు పండగొచ్చింది,మండల పరిధిలోని నాగసముద్రం గ్రామంలో ఎన్నికల ముందు ప్రచారం సమయంలో మీ ఊరికి రోడ్డు వేసిన తర్వాతే మళ్లీ గ్రామంలో అడుగు పెడతానని, ఎమ్మెల్యే పరిటాల సునీత మాట ఇచ్చానని.. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వేసిన తర్వాతే గ్రామంలో అడుగు పెట్టానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గ్రామానికి రోడ్డు వేయడంతో గ్రామం లో పండగ వాతావరణం నెలకొంది, చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన రోడ్డును ఆమె, సోమవారం, ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామస్తులు కనీ వినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమెను ఎడ్ల బండి పై గ్రామానికి తీసుకొచ్చారు. రోడ్డు ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గ్రామస్తుల ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. వాస్తవంగా ఎన్నో ఏళ్లుగా ఈ గ్రామానికి రోడ్డు లేదని.. ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. 1998లో పరిటాల రవి హయాంలో 3లక్షల 75వేలతో రోడ్డు మంజూరు చేశారని. అప్పట్లో కిలోమీటర్ వరకు రోడ్డు కూడా వేశారన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో... రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధికి ఎక్కడా సహకరించలేదన్నారు. అయినప్పటికీ గ్రామస్తులు ఇబ్బంది పడకుండా రెండుసార్లు మట్టి రోడ్డు వేశామన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఆర్.ఆర్ గ్రాంట్ కింద తారు రోడ్డు మంజూరు చేశామన్నారు. 2018 ఫిబ్రవరిలో పని కూడా మొదలు పెట్టి.. రెండు కిలోమీటర్లు మెటల్ వేశామని, మూడు కల్వర్టులు పూర్తి చేసినట్లు చెప్పారు. ఆ తర్వాత ఎన్నికలు రావడం ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే కావడంతో రోడ్డు పనులు అర్థాంతరంగా ఆపించారన్నారు. అప్పట్లో రోడ్డు కోసం సేకరించిన ఇసుకను కూడా అమ్ముకున్న చరిత్ర వైసిపి వారిదన్నారు. గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా రోడ్డు వేయని అసమర్థ నాయకుడు ప్రకాష్ రెడ్డి అని విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో వచ్చినపుడు ఇక్కడ గ్రామస్తులు రోడ్డు కావాలని అడిగారని.. మీ ఊరికి కచ్చితంగా ఈసారి రోడ్డు వేసిన తర్వాతే వస్తానని ఆరోజే చెప్పానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3నెలలకే మళ్లీ పనులు మొదలు పెట్టామన్నారు. కోటి 42లక్షల ఏపీ ఆర్.ఆర్.పీ గ్రాంటుతో 1.85కిలోమీటర్లతో రోడ్డు వేశామన్నారు. ఇది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వమని.. గ్రామంలో ఇంకా చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం సీనియర్ నాయకుడు, ఎల్ నారాయణ చౌదరి, కుంటిమద్ది రంగయ్య, దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మందిరంలో శ్రీ సత్య సాయి జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 10 వ తేదీ న జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం మరియు 17 వ తేదీ న జరిగే మాప్ అప్ డే ను విజయవంతం చేయవలెను అని జిల్లా కలెక్టర్ శ్రీ చేతన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండాజోల్ 400 ల్లీ మాత్రను నమలి మింగించాలన్నారు. ఒకటి నుంచి 5 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి సెంటర్ల లో, ఆరు నుంచి 19 ఏళ్ల పిల్లలకు స్కూలు మరియు కాలేజీల్లోనూ నమలి మింగించాలన్నారు. జిల్లా లో అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కూలులో 3,66,225 మంది పిల్లలకు



నులిపురుగు నివారణ కార్యక్రమం గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రభుత్వం ఉచితంగా దీన్ని అందిస్తామన్నారు. అనంతరం నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం గోడపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్ , జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ డాక్టర్ తిపేంద్ర నాయక్, ఆర్బిఎస్కె పీవో డాక్టర్ నివేదిత పాల్గొన్నారు.

# కేంద్ర జల జీవన్ మిషన్‌తో ఇంటింటికి మంచి నీరు అందిస్తాం

- మారెమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గంలోని 195 చెరువులకు నీళ్లు అందిస్తాం
- మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక పూజలు



మారెమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే,మాజీమంత్రి

**నల్లమాడ ఫిబ్రవరి 03, ప్రభాతవార్త,**

కేంద్ర ప్రభుత్వం జలం మిషన్ ప్రాజెక్టు ద్వారా అందించే నిధులతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా త్రాగునీరు అందిస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఈ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా ఈ మారెమ్మ తల్లి ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎల్లప్పుడూ ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మారెమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పెమనకుంటపల్లి తండాలో గ్రామస్తుల ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము ముగింపు కార్యక్రమానికి హాజరైన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. మారెమ్మ తల్లి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఏడు మాసాల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తుందని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో పోలవరం నిర్మాణానికి 12 వేల కోట్లు ,అమరావతి రాజధాని నిర్మాణానికి 15000 కోట్లు ,విశాఖ ఉక్కు కర్మాగారం కు రూ.11,917 కోట్లు కేంద్ర బడ్జెట్ కేటాయించడం ఎంతో గర్వకారణం అన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించి ప్రాజెక్టులకు కృష్ణా జలాలు అందించడానికి కేంద్రం ప్రభుత్వం కొంత ఊరట కలిగించే అంశం గా 2028 వరకు జల జీవన్ మిషన్ పనులు చేపట్టడానికి గడువు పెంచింది. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి ఇది ఎంతో మేలు చేకూరుతుందని విశ్వాసం నమ్మకం ఉందని తెలిపారు. పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధికి తగినన్ని నిధులు తీసుకొచ్చి రాష్ట్రంలో పుట్టపర్తి ని ఆదర్శ నియోజవర్గం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ, మండల టిడిపి కన్వీనర్ మైలే శంకర్ , బుట్టి నాగభూషణం నాయుడు, సలాం ఖాన్, రాజారెడ్డి, రవి, బాబావాలి, అరవింద్, మహిళా కన్వీనర్ మనీ,టిడిపి సీనియర్ నాయకులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని తరలించ వద్దు- వెన్నపూస రవీంద్రారెడ్డి

- రాయలసీమలో ప్రధాన కార్యాలయాలను అమరావతికి తరలించడమేనా అమరావతి అభివృద్ధి
- రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టడంలో లీనమైనటువంటి కూటమి ప్రభుత్వం
- అభివృద్ధి చేయలేక అభివృద్ధి చెందిన వాటిని తరలించడంలో కూటమి ప్రభుత్వం

**అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌ని కలిసి కడపలో ఉన్నటువంటి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని తరలించకూడదని ఇది గ్రామీణ ప్రాంతాల రైతులకు ముడిపడిన అంశమైన ప్రధాన కార్యాలయాన్ని తరలించడం ద్వారా రైతులు ఈ ప్రాంత వాసులు నష్టపోతారని కార్యాలయం తరలింపును వెంటనే ఆపాలని వైఎస్ఆర్‌సిపి పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి అనంతపురం కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కర్నూలు జిల్లా నుంచి జ్యూడిషియల్ క్యాపిటల్‌లో భాగంగా 48 ట్రిబునల్స్, లా కళాశాలను, కడప కొప్పర్తి ఎంఎస్‌ఎంఈ సెంటర్‌ను, అనంతపురంకి రావలసిన ఎఐఎంఎస్‌సీ అన్నింటిని రాజధాని పేరుతో అమరావతికి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

తరలించడం ఎంత వరకు సమంజసమని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన పంతాన్ని మార్చుకొని ప్రభుత్వ రంగ సంస్థలైన ఏపిజిబి ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నూతన సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**యల్లనూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

మండలంలోని చిలమకూరు గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సోమవారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఇఇ వి.రాజశేఖర్,



ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందచేస్తున్న దృశ్యం

టిడిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి, రత్నమయ్యలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే నూతన సబ్‌స్టేషన్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక గ్రామాల విద్యుత్ సమస్యలను దృష్టిలో వుంచుకుని ఈ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇఇ ఎంఆర్‌టిరవిశంకర్, కన్స్ట్రక్షన్ ఇఇ మోహనమ్మ, ఆపరేషన్ ఏడి వసంతయ్య, ఏఇ పద్మనాభరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్‌నాయుడు, టిడిపినాయకులు రామకృష్ణారెడ్డి, సదాశివారెడ్డి, అనీల్‌నాయుడు, డిష్‌రాము, మోహన్‌నాయుడు, సర్పంచులు పెద్దనాగరాజు, కుళ్లాయప్పనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంకు నీళ్లు తీసుకెళ్లేందుకే హంద్రీనీవాకు లైనింగ్ పనులు

- లైనింగ్ పనులతో కూలీలుగా మారుతున్న హిందూపురం పార్లమెంట్ రైతులు - మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో**

హంద్రీనీవా కాలవ లైనింగ్ పనులతో హిందూపురం పార్లమెంట్ రైతులు శాశ్వత కూలీలుగా మారబోతున్నారని కుప్పంకు నీళ్ల తీసుకెళ్లేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కుట్రకు శ్రీకారం చుట్టారని వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు ఎమ్మెల్యేలకు 10 శాతం కమిషన్ ఇప్పించేం దుకు, మరో 10 శాతం కమిషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకునేందుకు ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురం వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు చేపడితే హిందూ పురం పార్లమెంట్‌లోని రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఇవి మా బ్రతు కు సమస్య, మా భవిష్యత్తు సమస్య, మా ప్రాంత రైతుల సమస్య అంటూ, లైనింగ్ పనులు జరగకుండా అడ్డుకుంటాం, మా ప్రాణాలైన ఒడ్డుతామని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో హంద్రీనీవా సంరక్షణ సమితిని ఏర్పాటు చేసి ఆయకట్టు రైతులందరితో సంఘాలు ఏర్పాటు చేయబోతున్నా మని ఆయన వెల్లడించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కమిషన్ల కోసమే లైనింగ్ పనులు జరగాలని కోరుకుంటున్నారని, తక్కిన ఎమ్మెల్యే లంతా ఆమెకు బుద్ది చెప్పి ఆమెతో సహా అందరూ పోయి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి లైనింగ్ పనులు జరగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. హంద్రీనీవాకు లైనింగ్ పనులు చేయవద్దని ఎన్నిసార్లు వద్దన్నా, వినతిపత్రాలు ఇచ్చినా కాంక్రీట్ లైనింగ్ చేసే ప్రక్రియను మాత్రం ఆపడం లేదన్నారు. హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు చేపడితే కాలవకు అటు ఇటు 15 కిలోమీటర్లు భూ గర్భ జలాలు అడుగంటి పోతాయన్నారు.బోర్లు అన్ని ఎండిపోతాయని తద్వారా వ్యవసాయం కనుమరుగై రైతులు తీవ్ర నష్టానికి గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాను ఎడారిగా మార్చేందుకే కుప్పంకు నీళ్లు తీసుకెళ్తున్నారని, హంద్రీనీవా నీటిని అనంతపురం జిల్లాకే కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా లైనింగ్ పనుల విషయంలో ఇంజినీరింగ్ నిపుణులు, రైతు ప్రతినిధులతో చర్చించారా..? అని ఆయన ప్రశ్నించారు. కెసి కెనాల్‌కు దాదాపు 100 ఏళ్ల తర్వాత లైనింగ్ చేశారని, కృష్ణడెల్టా, గోదావరి డెల్టా లైనింగ్ పనులు ఇప్పటికీ జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. మన పక్కనున్న తుంగభద్ర హెచ్ఎల్‌సి లైనింగ్ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, ఆయన వెల్లడించారు. 2015లో హంద్రీనీవా కింద పిల్ల కాలవ కింద 22 జీవో ఇచ్చి ఇప్పటికీ పిల్ల కాలువల నిర్మాణాలు పూర్తి చేయలేదన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ కూడా హిందూపురం పార్లమెంట్‌పై ఎందుకంట సీతకన్ను, నీ వల్ల ప్రజలకు పథకాలు రావడం లేదు, కనీసం రైతులకు వచ్చే నీటిని కూడా ఆపుతారా అని ఆయన ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో హంద్రీనీవాను అనంతపురం జిల్లాకే కేటాయించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తసీఉకోవాలని, స్థానికంగా ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి లైనింగ్ పనులను ఆపే విధంగా ఒత్తిడి తీసుకురావాలని అవసరమైతే హంద్రీనీవా ప్రధాన కాలువను ఇంకా వెడల్పు చేయించమని అడగాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం



స్వామివారిని దర్శించుకుంటున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కుందుర్పి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

కుందుర్పి మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మరథంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు కుందుర్పి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దర్శించుకొని గ్రామ ప్రజలు కలిసి కార్యకర్తలతో కలిసి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మర్యాద పూర్వకంగా పలకరించారు. సురేంద్రబాబు మడుగుతేరు లాగి ప్రత్యేక పూజలు అర్చకులు స్వామివారికి చేశారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంపి అంబిక లక్ష్మినారాయణ, మా రథోత్సవానికి వచ్చినందుకు కుందుర్పి గ్రామ ప్రజలు, కార్యకర్తలు ఘనంగా సుస్వాగతం పలికారు. అప్పిలేపల్లి నూతన రథోత్సవాన్ని పరిశీలించి అపిలేపల్లి గ్రామ ప్రజలను పలకరించారు. కుందుర్పి శ్రీ తిరుమల సిటికేబుల్ తిమ్మప్ప శ్రీ వేంకటేశ్వరస్వామి రథోత్సవంకి ప్రతి సంవత్సరం విద్యుత్ దీపాలతో అలంకరించి ఆ రథోత్సవం రాత్రి 11 గంటల సమయంలో ఈ రథోత్సవాన్ని లాగుతారు. విద్యుత్ దీపాలతో అలంకార్ చేసి తిరుమల సిటి కేబుల్ ప్రొఫెసర్ తిమ్మరాజు ప్రతి సంవత్సరం దాతగా నిలుస్తున్నారని గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.

# ఈ నెల 7 నుంచి 9వ తేది వరకు రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పరుగుల పోటీలు 7 తేది నుంచి 09 వరకు పిటిసి స్టేడియం గ్రౌండ్‌లో మాస్టర్స్ అథ్లెటిక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు తెలియజేశారు. పరుగుల పోటీలు, 30 సంవత్సరాలు పైబడిన 100 సంవత్సరాలు వయస్సు గల మహిళలు పురుషులకు, పరుగు, స్పీడ్ వాక్ పోటీలు నిర్వహిస్తున్నామని ఇందుకు సంబంధించిన పోస్టర్లను పోస్టర్‌ను రవినాయుడు, ఎస్ఎ పి.చైర్మన్ దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా, పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లాఅధ్యక్షులు సుధాకర్‌బాబు మాట్లా డుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అనంతపు రం జిల్లాలో ఈ పరుగు పోటీలను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులుఇప్పటికే వారివారి పేర్లను,నమోదు చేసుకుం టున్నారని, అలానే మనజిల్లా నుంచి కూడా అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనవల సిందిగా, కోరుకుంటూ, నమోదు చేసుకోవాలనుకున్న వారు సెక్రెటరీ ఎస్‌సికిందర్ 9502539888 ఈ నెంబర్‌ను సంప్రదించి నమోదు చేసుకోమని కోరుచు న్నాము. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర ట్రాన్స్‌ఫోర్ట్, క్రీడా మంత్రి, డిస్ట్రిక్ట్ కలెక్టర్, మెజిస్ట్రేట్ డా.వినోద్‌కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి.జగదీష్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎస్ఎపి చైర్మన్ రవినాయుడు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షుడు ఇంజినీర్ సుధాకర్‌బాబు విచ్చేస్తున్నట్లు తెలిపారు.

# ఎలాంటి ఆలస్యం కాకుండా పిజిఆర్ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఒ ఏ.మలోల, డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 418 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఇందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**పోస్టర్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనంతపురం వారి ఆధ్వర్యంలో నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలికల కడుపులో నులిపురుగులు వున్నట్లు అయితే వివిధ ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని, రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందిగించడం, నీరసం, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి వుంటారని జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజుల్లో డి వార్మింగ్ చేయబడిన పిల్లలు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 10వతేదీ నుండి 17వతేదీ వరకు మాప్-అప్ రోజుల్లో అల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు అన్ని అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పంపిణీ చేపడతామని తెలిపారు. అలాగే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2025లో భాగంగా జనవరి 17వతేదీ నుండి ఫిబ్రవరి 15 వరకు రహదారి భద్రతా ప్రచారం-ప్రయాణంలో శ్రద్ధ వహించండి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు నిబద్ధతతో పాటిస్తామని జిల్లా అధికారులు అందరితో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.రామచంద్రారెడ్డి, సిపిఒ అశోక్‌కుమార్, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలీమ్‌బాషా, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, సర్వే ఏడి రూప్లనాయక్, ఎల్‌డిఎం నర్సింగరావు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణచౌదరి, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుని బతుకుపై సమ్మెట పోటు లాంటిది

- కేంద్ర బడ్జెట్‌పై అనంతపురం డిసిసి అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ మరో మారు సామాన్యుడికి తీరని నిరాశే మిగిల్చిందని అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే వెన్నెముఖలాంటి కర్షకులు, కార్మికులు, బడుగు జీవులకు ఈ బడ్జెట్ ఎంత మాత్రం ఉపయోగపడదని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రతి ఏటా బడ్జెట్ తంతు అనేది మోడీ ప్రభుత్వానికి కొమ్ముకాసే బడా బాబులకు మాత్రమే ఈ బడ్జెట్ అని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్డీయే కూటమిలో తమది చక్రం తిప్పే భాగస్వామ్యమని చంకలు గుద్దుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెజార్టీ పార్లమెంట్ సభ్యులు ఉన్న రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ సాధించలేని నిస్సహాయ స్థితికి చేరుకున్నారని వెంటనే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశానికి వెన్నెముఖ లాంటి అన్నదాతను ఆదుకునేందుకు మోదీ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తూ మరో మారు మొండి చేయి చూపిందనడానికి ఈ బడ్జెట్ అద్దం పడుతోందన్నారు. ముఖ్యంగా దేశంలోనే వెనుకబడిన ప్రాంతాలకు చెందిన రైతులు, ఈ సారైనా బడ్జెట్‌లో తమ బతుకులకు భరోసా లభిస్తుందని ఆశపడ్డారని, అయితే మోదీ ప్రభుత్వ బడ్జెట్ అంకెల గారడీ చూశాక తాము ఘోరంగా మోసపోయామని అన్నదాతలు రోజు రోధించే స్థితి కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. కరువు కాటకాలతో, ప్రకృతి వైపరీత్యాలతో సతమతమవుతూ సహజీవనం చేస్తున్న రైతులకు ఆదుకునే క్రమంలో బడ్జెట్ పూర్తి స్థాయిలో విఫలం చెందిదన్నారు. అదే విధంగా దేశంలోనే వివిధ రంగాలలో పని చేసే కార్మికులను ఆదుకునేందుకు బడ్జెట్ తగిన ప్రాధాన్యత కల్పించడాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. అదే సమయంలో బీహార్, ఢిల్లీ రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలను ఆసరాగా చేసుకుని వేతన జీవులకు పన్నులు చెల్లించే విధానములో ఒక్కింత మార్పును చేపట్టి మరోమారు మోదీ బడ్జెట్ రూపంలో మాయాజాలాన్ని ప్రదర్శించారని, అయితే ఇవి మోదీని ఎంత మాత్రం నమ్మించే చర్యలు కావని ప్రజలు గుర్తించే కాలం ఎంతో దూరం లేదన్నారు. రాష్ట్రంలోని ఎన్డీయే కూటమికి చెందిన ప్రజా ప్రతినిధులే మోదీ ప్రభుత్వానికి పల్లకి మోసే బోయిలుగా కొనసాగుతున్నా.. రాష్ట్రంలోని చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లా చేతగాని తనం వల్ల మోదీ ప్రభుత్వం బడ్జెట్‌లో మోతుకులు విదిలించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో సాగు నీటి వనరులు అంతకంతకు అడుగంటుతున్న నేపథ్యంలో కరువు రైతుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని డిసిసి అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కరువు రైతును ఆదుకునేందుకు సబ్సిడి డ్రిప్పు ఏర్పాటు ఎరువుల ధరలను నియంత్రించడం, అదే విధంగా రాయలసీమ లాంటి వెనుకబడిన ప్రాంతాల ప్రజలను వలస కూలీలను ఆదుకునేందుకు మోదీ ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత మాత్రం చేపట్టే పనులు కానీ ప్రతిపాదనలు కానీ ప్రతిపాదించలేదని బడ్జెట్ మొత్తం ఒక భారీ అప్పుల కుప్పగా తయారైందని ఆయన విమర్శించారు.